(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 201 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 03-05 - 2026 పేజీలు : 6 Digital Edition



# పీఆర్సీ ఫిట్‌మెంట్‌పై జూన్ నాటికి నిర్ణయం

తక్షణమే నివేదిక ఇవ్వాలని అధికారుల కమిటీకి ఆదేశం.. 1లోగా ఉద్యోగులకు హెల్త్‌కార్డులు అందజేస్తాం
రిటైర్డ్ ఉద్యోగులకు వంద రోజుల్లో 6వేల కోట్లు ఇస్తాం.. 5న తలపెట్టిన దీక్షను ఉపసంహరించుకోండి
ఉద్యోగ సంఘాల నేతలతో భేటీలో రేవంత్.. దీక్ష నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు నేతల ప్రకటన

హైదరాబాద్:

తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. 2లో

## కుటుంబ సర్వేలో పక్కా సమాచారం సేకరించాలి



విజయనగరం మే 2: ఏకీకృత కుటుంబ సర్వే(యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) సమగ్రంగా నిర్వహించి కచ్చితమైన సమాచారం సేకరించాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సూచించారు. ఈ సర్వే సమాచారం.. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల అమలుకు ఎంతో కీలకమన్నారు. ఏకసభ్య డెడికేటెడ్ కమిషన్ విజయనగరం జిల్లాలో పర్యటించింది. కలెక్టరు రామసుందర్ రెడ్డితో కలిసి పంచాయతీ అధికారులతో మిశ్రా సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఏకీకృత కుటుంబ సర్వే సమగ్రంగా నిర్వహించి, కచ్చితమైన సమాచారం సేకరించాలని సూచించారు.




## అమ్మలా పరిణితి చెందుతానంటే ఎగతాళి చేశారు: కవిత

రాష్ట్రంలో అన్ని వర్గాల రక్షణే తమ పార్టీ ధ్యేయమన్న కవిత
తాము అధికారంలోకి వస్తే
పూర్తి ఉచిత విద్యను అందిస్తామని హామీ
ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యం అందిస్తామన్న కవిత

తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ శక్తిగా 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)ను ఆవిష్కరిస్తూ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. 2లో

## అందుకే నేను సికింద్రాబాద్ లో ఓడిపోయాను: దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు




ఓటు చోరీ వల్లే ఓడిపోయానన్న దానం నాగేందర్
ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలని సూచన
హైడ్రాపై తన వైఖరి మారలేదన్న దానం నాగేందర్

ఓటు చోరీ వల్లే తాను సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి ఓడిపోయానని, లేదంటే గెలిచేవాడినని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలని సూచించారు. 2లో



## హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు
ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స
హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబుశస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన
తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. 2లో



## వరంగల్‌కు మహర్దశ..

## మే 10న కాకతీయ మెగా పార్క్‌ను ప్రారంభించనున్న ప్రధాని

ఈ నెల 10న వరంగల్ కాకతీయ?
మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభం
హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
రూ.6,000 కోట్లకు పైగా పెట్టుబడులు.. 24,400 మందికి ఉపాధి అంచనా
1,327 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటిగా నిర్మాణం
'ఫామ్ టు ఫారెన్' (5) లక్ష్యంతో ప్రాజెక్టు రూపకల్పన

తెలంగాణలోని వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ ఈ పార్క్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. 2లో

## తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువు పెంపు

ఫీజు గడువును మే 4వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం
ఎల్లుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుకు అవకాశం
ఆలస్య రుసుము రూ.3,000 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు గడువును తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.



## మందుబాబులకు షాక్.. తెలంగాణలో భారీగా పెరగనున్న మద్యం ధరలు!

తెలంగాణలో మద్యం ధరలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు
ప్రీమియం బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెంపు అవకాశం
పెరిగిన ఉత్పత్తి వ్యయంతో కంపెనీల నుంచి వస్తున్న ఒత్తిడి
ధరల నిర్ధారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు
ఈ పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.3000 కోట్ల అదనపు ఆదాయం అంచనా 2లో



## బతుకమ్మ కుంటలో చెరువులేదని కోర్టుకు వెళ్లిన సుధాకర్ రెడ్డి.. స్పందించిన హైడ్రా కమిషనర్

సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం పదెకరాల చెరువు ఉందన్న రంగనాథ్
భూమికి తానే యజమానిని అని, అక్కడ వ్యవసాయం చేశానని చెబుతున్నారన్న కమిషనర్

చెరువులో ఉన్న భూమికి పట్టాలు ఎలా వస్తాయని ప్రశ్న

బతుకమ్మకుంటలో అసలు చెరువులేదని బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి కోర్టుకు వెళ్లారని, కానీ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ పదెకరాల్లో చెరువు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. 2లో

## కొత్తపేటలో ఆసరా పెన్షన్లు అందక మండుటెండలో వృద్ధులు,వితంతువుల ఇబ్బందులు.



**-పెన్షన్ పైకంలో 16 రూ,,లు గోవిందా...!**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 2.**

మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ద్వారా ఆసరా పెన్షన్ దారులకు ప్రతినెల ఆసరాను అందజేయడం పరిపాటిగా మారింది.ఏప్రిల్ ఆసరా పెన్షన్ కోసం శనివారం కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పెన్షన్ కోసం ఎండను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, మహిళలు,వికలాంగులు పెన్షన్ డబ్బుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ఆసరా పెన్షన్ నెలకు 2016 ఇవ్వవలసి ఉండగా, అన్ని రకాల పెన్షన్ లబ్దిదారులకు పైన 16 రూపాయలు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి.అధికారులు స్పందించి సక్రమంగా ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ సక్రమ మార్గంలో ఆసరా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని పలువురు వేడుకుంటున్నారు.దీనిపై కొత్తపేట పోస్ట్ ఆఫీస్ బీపీఎం గట్టు కమలాకర్ ను వివరణ కోరగా ఆరోగ్యరీత్యా మూడు నెలలు సెలవు పెట్టానని ,ఏబిపిఎమ్ బాలాజీ ఒక్కరే ఉండటంతో గ్రామ పంచాయితీలో ఆసరా పెన్షన్ల పంపిణీ వేరే వారికి అప్పజెప్పడం జరిగిందని వారు పంపిణీ చేయడంలో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.

## ఉప్పలపాడు పంచాయతీలో మంచినీటి సమస్యకు చెక్.



**-సర్పంచ్ పనుగోత్ వెంకన్న.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 2.**

ఉప్పలపాడు గ్రామపంచాయతీ గొల్లగూడెంలో మంచినీటి సమస్యలతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన సర్పంచ్ పనుగోత్ వెంకన్న బోరు రిపేర్ చేపించి నూతన మోటర్ బిగించి శనివారం బోర్ వెల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో నీటి ఎద్దడిని ముందే గ్రహించి ఈ వేసవికాలం నీటి ఎద్దడి లేకుండా చేయడమే ద్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయాసహకారాలు అందిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏనుముద్దుల హరిబాబు,ఎల్లవుల మల్లేషు,జాల లింగన్న,ఎస్కే.రైమాత్,నరాల లింగన్న, ప్రశాంత్,లింగన్న,అనిల్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన మాజీ సర్పంచ్



**అనంతగిరి మే 2 ప్రజా వేదిక ప్రతినిధి:**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీల వద్దకు స్వయంగా వెళ్లి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ వారికి చల్లదనాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కూలీల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పుట్టినరోజును ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.గ్రామ ప్రజలు, కూలీలు ఆయన సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.

## ఉపాధి హామీ పథకం మేట్లు ,కూలీలకు అవగాహన కార్యక్రమం

**అనంతగిరి మే 2 ప్రజా వేదిక ప్రతినిధి :**

మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో శని వారం ఉపాధి హామీ పథకం మేట్లకు,కూలీలకు గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర ఉపాధి హామీ పనులపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు అవుతున్న పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి కుటుంబానికి 125 రోజుల పాటు పని కల్పించే అవకాశం ఉందని ఆయన వివరించారు ప్రస్తుతం నిర్ణయించిన వేతనాల ప్రకారం కూలీలకు దినసరి వేతనంగా 307 రూపాయలు చెల్లించనున్నట్లు సర్పంచ్ తెలిపారు ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల జాబితా సిద్ధమైనదని సోమవారం నుండి కూలీల అందరికి పనులుప్రారంభమవుతాయని ఆయన



వెల్లడించారు.పనికోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతి గ్రూపుకు పనులు కేటాయిస్తామని ఆయన తెలిపారు

కూలీలు పనిచేసే సమయంలో ఎండలతీవ్రత దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం 6 గంటల నుండి పనులు ప్రారంభించి 10 గంటల వరకు పనులు ముగించాలని మేట్లకు కూలీలకు సూచించారు.పనుల దగ్గర 2 సార్లు ఫోటో హాజరు విధానం దృష్ట్యా ప్రతి 50 మంది కూలీలకు ఒక చదువుకున్న వ్యక్తిని మొబైల్ ఆపరేటింగ్ విధానం తెలిసిన వ్యక్తిని నియమించుకోవాలని మేట్లకు కూలీలకు సూచించారుఅలాగే ఉపాధి హామీ

పథకంమేట్లు ,కూలీలు అందరు తప్పకుండా వ్యవసాయ కార్మిక సంఘంలో చేరాలని ప్రతికూలీ 10 రూపాయలు చెల్లించి వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు.అలాగే పనుల దగ్గర గ్రామ పంచాయితీ తరపున కూలీలకు నీడ సౌకర్యం మంచినీటి సౌకర్యం కల్పించబడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మేట్ల సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు, గడ్డం వీరబాబు, బుర్రా వీరబాబు,చింతకాయల నాగేంద్ర, బాదరబోయిన నాగేంద్ర ,నేరెళ్ళ నర్సయ్య, మేళ్ళచెర్వు గురవయ్య,గాదె వీరభద్రం ఉపాధి హామీ పథకంకూలీలు పాల్గొన్నారు

## కొత్తపేట జిపిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్.





**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 2.**

రైతులకు ఊరటనిచ్చే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ శనివారం ప్రారంభించారు.కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,రైతులు పండించిన పంటలకు సరైన ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

మధ్యవర్తుల అవసరం లేకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను విక్రయించవచ్చని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వ్యవసాయం లాభదాయకంగా మారేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర ఇంచార్జ్ లు చల్ల సురేష్,వడ్డే ఉదయ్,ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు,కారుబోతుల రామ్మూర్తి,భానోత్ రాజు,వార్డు సభ్యులు బొమ్మ కంటి రాంబాబు, భూక్య శ్రీను,పంచాయతీ కార్యదర్శి జక్కి రఘువీర్,వడ్లమూడి కోటేశ్వరరావు,చల్లా కృష్ణ,కండెపునేని సుధాకర్,దేవినేని వెంకటరామారావు, బుర్ర దుర్గారావు,పెనుగొండ పుల్లయ్య, జంపాల కుమార్,భాస్కర్,వెంకన్న, ఆదినారాయణ,దేరంగుల రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో టి హెచ్ ఆర్ పంపిణీ చేసిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న

**చింతకాని మే 2 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చింతకాని మండల పరిధిలో జగన్నాధపురం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో టి హెచ్ ఆర్ గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న పంపిణీ చేశారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు సెలవు దినాలు ప్రకటించింది. ఈ నెల 1 నుండి 31. వరకు కేంద్రాలకు సెలవులు ఇవ్వడంతో ఈ నెల మొత్తం రేషన్ ను శనివారం గర్భిణీ లకు, బాలింతలకు, 6 నెలల పిల్లల నుండి మూడు సంవత్సరాల వయసు పిల్లలకు , ప్రి స్కూల్ పిల్లలు కు ( టి హెచ్ ఆర్ ) బియ్యం పప్పు నూనె పాలు కోడిగుడ్లు లను టేక్ హోమ్ రేషన్ పంపిణి చేసారు .ఈ కార్యక్రమంలో. అంగన్వాడీ టీచర్ కాసిమాల వెంకమ్మ, ఏఎన్ఎం రజిని, ఆశ వర్కర్ బందెల అరుణ, ఆయా యరమాల పద్మ



, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.


## మాట ఇచ్చాము - మాట నిలబెట్టుకున్నాము

**-కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం, జరుగుతుంది.**

**పైడిపల్లి కిషోర్**

**బోనకల్ మే 02 వేదికప్రతినిధి తెల్లబోయిన సుమన్**

పేదల సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తోంది.గతంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఇస్తాం. ఇది కేవలం ఇల్లు మాత్రమే కాదు మీ ఆత్మగౌరవం, మీ కుటుంబం యొక్క భద్రత. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, నాయకత్వంలో ప్రతి నియోజకవర్గానికి వేలాది ఇళ్లు మంజూరు అవుతున్నాయి. మా ప్రభుత్వం పేదల కలల్ని నెరవేరుస్తుంది ఇది మా హామీ మాత్రమే కాదు, మా కర్తవ్యం అని స్థానిక లబ్దిదారులు భూక్యా అచ్చమ్మ మరియు భూక్యా వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ,పైడిపల్లి కిషోర్ బీపీ నాయక్ సతీమణి సర్పంచ్ అభ్యర్థి భూక్యా మంగమ్మ .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, గ్రామ పెద్దలు బానోత్ స్వామి,జిల్లా కార్యదర్శి భూక్యా బాలకృష్ణ,పార్టీ



సీనియర్ నాయకులు మరీదు శ్రీనివాసరావు,అంతోటి వెంకటేశ్వర్లు,యార్లగడ్డ కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు బానోత్ జ్వాల,ప్రధాన కార్యదర్శి గుగులోత్ వేణు గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన మాజీ సర్పంచ్



**అనంతగిరి మే 2 ప్రజా వేదిక ప్రతినిధి**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకున్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీల వద్దకు స్వయంగా వెళ్లి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ వారికి చల్లదనాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కూలీల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పుట్టినరోజును ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.గ్రామ ప్రజలు, కూలీలు ఆయన సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.

## మొక్కజొన్న పంట కాలిపోయిన బాధిత రైతులకు సాయం కోసం నివేదిక తయారీలో అధికారులు.




**చింతకాని మే 2 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

చింతకాని మండల వ్యాప్తంగా నిన్న జరిగిన మొక్కజొన్న పంట నష్టం కి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారాన్ని అందించేటందుకు అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేశారు. నిన్న మండల వ్యాప్తంగా జరిగిన అగ్ని ప్రమాదాల విషయమై స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకు వెళ్లిన నేపథ్యంలో ఈరోజు బస్వాపురం గ్రామంలో మరియు పలు గ్రామాల్లో మండల రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాలలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఏకవీర, గ్రామ వీఆర్వో మౌనిక,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, బస్వాపురం సర్పంచ్ ఆవుల నరసింహారావు, సయ్యద్ ఉస్మాన్, బొడ్డు కొండలరావు, దొడ్డ రాంబాబు, కన్నెబోయిన పాండురంగారావు, మామిడాల వెంకటేశ్వర్లు , లోయ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్.




### -రిమాండ్ తరలించిన పోలీసులు.
### -సిఐ రవీందర్.



**బయ్యారం, ప్రజా వేదిక న్యూస్,మే 2.**

బయ్యారం మండల కేంద్రంలోని జగ్గు తండా పంచాయతీ పరిధిలో దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి వారి నుండి బంగారం స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మర విజయ తాళం వేసిన ఇంటిలో అదే గ్రామానికి చెందిన కుమ్మరి అరుణ్(22)కుమ్మరి సాయి(19) అనే ఇద్దరు వ్యక్తులు గత నెల 28న అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకుని దొంగిలించిన బంగారంలో పదిహేను గ్రాముల బంగారాన్ని మహబూబాబాద్ సాయి రామ్ అనే వ్యక్తికి 70వేల అమ్మినట్లు తెలిపారు.మిగిలిన బంగారాన్ని అమ్మడానికి వెళ్తున్న క్రమంలో శనివారం జగ్గుతండా ఎక్స్ రోడ్ వద్ద పోలీసు వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని నిందితుల నుండి 20.7 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా కేసును ఛేదించిన ఎస్ఐ ప్రశాంత్ బాబుని, సిబ్బందిని సిఐ ఎల్.రవీందర్ అభినందించారు

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.





**-మధిరలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో మీటింగు ఏర్పాటు.**

**చింతకాని మే 2**
**ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చింతకాని సర్పంచులు పాల్గున్నారు.

ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ లు బండారు నరసింహారావు ,అంబటి వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి గారు , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మార్చి 6, 2026 నుంచి జూన్ 12, 2026 వరకు 99 రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” (99 రోజుల కార్యాచరణ)ను అమలు చేస్తోంది. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేరువ చేయడం, పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం,ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడానికి, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణను -- ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' ను అమలు చేస్తున్నాం.ఈ 99 రోజుల పాటు ప్రభుత్వం మీ ముందుకు వచ్చింది. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం: గ్రామ స్థాయిలోనే గ్రామ సభలు, పౌర సేవలు నిర్వహించి, పెండింగ్ ఫైళ్లను, ప్రజా సమస్యలను స్పాట్‌లోనేపరిష్కరిస్తాం.అర్హులందరికీ సంక్షేమ పథకాలు: రేషన్ కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా వంటి పథకాలు అర్హులైన పేదలకు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేసి, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేస్తాం.మహిళా సాధికారత ఽ ఆరోగ్యం మహిళా సంక్షేమ కార్యక్రమాలకు, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి, మెరుగైన వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తాం. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటారు. అవినీతికి తావులేని, పారదర్శకమైన ప్రజా పాలనను తీసుకువస్తాం అని,ఈ సమావేశంలో గ్రామ మరియు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలు, పాలనలో తీసుకున్న కీలక నిర్ణయాలపై సమగ్రంగా చర్చించారు. కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, వాటి అమలును మరింత వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. **కార్యక్రమంలో మిమిక్రి సుధాకర్ బృందం జానపద పాటలతో ఉత్సాహపరిచారు**

ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత , వైస్ చైర్మన్ కోన ధనికుమార్,పి సి సి మెంబర్ శీలం ప్రతాప్ రెడ్డి,మధిర మర్కెట్ వైస్ చైర్మన్ సత్యనారయణ రెడ్డి , మత్కేపల్లి మర్కెట్ వైస్ చైర్మన్ పర్సగాని తిరుపతిరావు , మధిర పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు మిరియాల రమణగుప్తా ,మధిర మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు సురంశెట్టి కిశోర్ ,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు వెమిరెడ్డి సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టి అదికార ప్రతినిధి కర్నాటి రామరావు ,నియొజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు నవీన్ రెడ్డి ,అలాగే మధిర మున్సిపల్ కౌన్సిలర్లు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, అయిదు మండలాల కు సంబందించిన అని శాఖల అధికారులు, నియొజకవర్గ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ కమిటీ అధ్యక్షులు మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## 25 ఏళ్ల సేవలకు తగిన గౌరవ వేతనం ఇవ్వాలి: మంత్రి వద్ద వివోఏ జేఏసీ వినతి





**-ఐకేపీ వివోఏలకు రూ.20 వేల వేతనం కల్పించాలని ప్రజాదర్బార్‌లో విజ్ఞప్తి.**

**నేలకొండపల్లి మే 2 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి బోదులబండ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఐకేపీ వివోఏ జేఏసీ యూనియన్ సభ్యులు రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత మహిళలను మహిళా సంఘాల్లో చేర్పించడం, బ్యాంకు లింకేజీలు కల్పించడం, రికవరీలు నిర్వహించడం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు చేరవేయడం వంటి బాధ్యతలను వివోఏలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా మహిళలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు యాప్‌ల ద్వారా సంఘ సభ్యుల వివరాలను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నమోదు చేస్తూ నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, గత 25 సంవత్సరాలుగా కేవలం రూ.5 వేల గౌరవ వేతనం మాత్రమే అందుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు రూ.20 వేల గౌరవ వేతనం కల్పించాలని, తమ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయం చేయాలని మంత్రి కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకెపి వివో యూనియన్ జేఏసీ గౌరవ అధ్యక్షురాలు కొక్కిరేణి నాగమణి గంజికుంట్ల వరలక్ష్మి. శైలజ. శేషమ్మ. సునీత. లక్ష్మి. కృష్ణ కుమారి, రాజ్యం భారతి, రాజేశ్వరి, కోటేశ్వరి, కొత్తూరు లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్ : వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ ఒకేసారి చల్లని, వేడి కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ముందే దేశంలోకి ప్రవేశించే అవకాశం ఉందని, మే నెలలో దేశవ్యాప్తంగా అధిక వర్షపాతం నమోదవుతుందని శుభవార్త చెప్పింది. అదే సమయంలో, కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు, దేశవ్యాప్తంగా అధిక రాత్రి ఉష్ణోగ్రతలు తప్పవని హెచ్చరించింది. ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర వెల్లడించిన వివరాల ప్రకారం, ఈసారి నైరుతి రుతుపవనాలు మే 14 నుంచి 16 మధ్య అండమాన్, నికోబార్ దీవులను తాకే అవకాశం ఉంది. మే నెలలో దేశ సగటు వర్షపాతం సాధారణం కంటే 110 శాతం ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేశారు.

అయితే తూర్పు, ఈశాన్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తక్కువగా నమోదయ్యే సూచనలున్నాయి. వర్షాల సూచన ఉన్నప్పటికీ, వేడి విషయంలో ఊరట అంతంతమాత్రంగానే




ఉండనుంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉన్నా, రాత్రి ఉష్ణోగ్రతలు మాత్రం అధికంగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. “అధిక వర్షాల అంచనాతో మేఘాలు కమ్ముకుని ఉంటాయి. దీనివల్ల రాత్రిపూట వేడి బయటకు పోకుండా చిక్కుకుపోయి రాత్రులు వెచ్చగా ఉంటాయి” అని మహాపాత్ర వివరించారు.

# మీ వెంటే మేమున్నాం.. మీ కష్టాలను తీరుస్తాం







**-బోదులబండ ప్రజాదర్బార్‌లో**
**మంత్రి పొంగులేటి అభయం**

ప్రజా వేదిక న్యూస్,మే 2.నేలకొండపల్లి :
మీ కష్టాలను వినేందుకు, మీ కన్నీళ్లు తుడిచేందుకే ప్రభుత్వం మీ గడప వద్దకు వచ్చింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు మేము విశ్రమించం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజలకు భరోసా ఇచ్చారు. శనివారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో సర్పంచ్ కట్టెకోల నాగార్జున అధ్యక్షతన. నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొని, జనంతో నేరుగా మమేకమయ్యారు.

అర్హతే ప్రామాణికం.. రాజకీయాలకు అతీతం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సామాన్యులు పడుతున్న ఇబ్బందులను గమనించే తమ ప్రభుత్వం 'ప్రజల వద్దకే పాలన'ను తీసుకువచ్చిందని చెప్పారు. "రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మే నెలాఖరులో రెండో దశ మంజూరు చేస్తాం. ప్రతి సోమవారం నిధులు విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తాం" అని స్పష్టం చేశారు.భూ సమస్యలకు చరమగీతం.


భూ సమస్యల ద్వారా రైతులు పడుతున్న ఇబ్బందులను రాబోయే రెండు నెలల్లో పరిష్కరించి, రైతులకు మేలు చేకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ దివాకర్‌తో కలిసి మంత్రి గంటల తరబడి ప్రజల మధ్యే ఉండి వందలాది మంది ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతి వారం దీనిపై సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోదుల బండ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# చలాన్ల పేరుతో వాహనాల సీజ్..హైకోర్టు సీరియస్

హైదరాబాద్ : రాష్ట్రంలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడ్డారనే ఆరోపణలతో చలాన్లు పెండింగ్ ఉన్నాయనే కారణంతో వాహనాలను స్వాధీనం చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్ చలాన్లు ఉంటే వాహనాలను సీజ్ చేయొద్దని ఇప్పటికే తెలంగాణ హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ.. వాటిని లెక్క చేయకుండా పోలీసులు ఇప్పటికీ వాహనాలను సీజ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో హైకోర్టు వాదనలు కొనసాగుతున్నాయి.








ఈ నేపథ్యంలోనే హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ.. వాహనాలను సీజ్ చేస్తూ.. ఈ వ్యవహారంపై ఒక బాధితుడు తెలంగాణ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కోర్టు ధిక్కార పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్ర హోం సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వైఫల్యంపై హైకోర్టు వివరణ కోరింది.

ఈ నేపథ్యంలోనే ఈ కేసుకు సంబంధించిన.. తదుపరి విచారణను వచ్చే నెల 19వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.